**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 31.07.2018.**

# పదవీవిరమణ పొందిన ఆరుగురు పోలీస్ సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు

విధి నిర్వహణలో భాగంగా విజయవాడ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తూ సుదీర్ఘకాలం ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య పాలనలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పోలీస్ శాఖ ద్వారా సుదీర్ఘకాలం ప్రజలకు విశిష్ట సేవలందించి పదవీవిరమణ చేసిన ఆరుగురు పోలీస్ సిబ్బందికి వీడ్కోళ్ళ అభినందన సభ ది.31.07.2018న నిర్వహించడం జరిగింది.

పోలీస్ కమిషనర్ కార్యాలయం నందు నిర్వహించిన అభినందన సభలో పదవీ విరమణ చేస్తున్న పోలీస్ సిబ్బందిని పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపియస్ గారు పూలమాలతో సన్మానించి, సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించినందుకు అభినందించి వారికి పెన్షన్ బెనిఫిట్స్ అందజేశారు.

**పదవీవిరమణ పొందిన వారి వివరాలు :**

1) 1వ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న **ఏఎస్ఐ-761, శ్రీ కె.నాగభూషణం**
2) సిసిఆర్‌బిలో విధులు నిర్వహిస్తున్న **ఏఎస్ఐ-809, శ్రీ పి.వి.ప్రసాదరావు**
3) సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్‌లో విధులు నిర్వహిస్తున్న **ఏఆర్ఎస్ఐ-1383, శ్రీ బి.భాస్కరరావు**
4) పోలీస్ కంట్రోల్ రూమ్‌లో విధులు నిర్వహిస్తున్న **హెచ్‌సి-78, శ్రీ వి.రాజశేఖర్**
5) సిసిఆర్‌బిలో విధులు నిర్వహిస్తున్న **హెచ్‌సి-1396, శ్రీ ఎం.రామకృష్ణ**
6) సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్‌లో విధులు నిర్వహిస్తున్న **ఏఆర్‌హెచ్‌సి-696, శ్రీ ఎస్.రమణారావు**

వీడ్కోళ్ళ అభినందన కార్యక్రమంలో విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ టి.కాంతి రాణా ఐపిఎస్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి శ్రీ ఎస్.రమేష్ బాబు, సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ ఏసిపి శ్రీ కె.కోటేశ్వరావు మరియు విజయవాడ పోలీస్ అధికారులసంఘ అధ్యక్షుడు శ్రీ యమ్.సోమయ్య, మరియు సంఘ సభ్యులు పదవీవిరమణ చేసిన సిబ్బంది కుటుంబ సభ్యులు, సహచర ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

-- xx --